చాయ్ చమక్కురా భాయ్!

- పట్టణాల నుంచి ఏజెన్సీకి పాకిన టీ ఫ్రాంఛైజీల సంస్కృతి
- పట్టణ శివారులోనూ వెలుస్తున్న టీ దుకాణాలు
- కొత్త రుచులపై యువతకు ఆసక్తి
- దాదాపు 40 రకాల్లో టీలు లభ్యం


అంబేడ్కర్ సెంటర్‌లో 'చాయ్ బాబు చాయ్' టీస్టాల్



చర్ల రోడ్డులోని 'టీ క్లబ్'


భద్రాచలంలోని 'టీ టైమ్స్' బ్రాంచ్ వద్ద ప్రజలు..

సండే స్పెషల్

చాయ్... ప్రజలు ఉషోదయంతోటే పలికే తొలిపదం. కోరే తొలిరుచి. ఇంటికి ఎవ రొచ్చినా ముందుగా చాయ్‌నే అందిస్తాం. ఇలా టీ ప్రజలతో పెనవేసుకుంది. అందులో భాగం గా క్రమంగా ఇంటి నుంచి హోటల్ టీలకు అలవాటు పడ్డాం. అయితే ఎక్కువగా పట్టణాలు, మైదాన ప్రాంతాల్లోనే ఈ అల వాటు చూస్తుంటాం. ఇప్పుడు కార్పొరేట్ టీ బ్రాంచ్‌లను అనుకరించే సంస్కృతి ఏజె న్సీలకూ చేరింది.

భద్రాచలంఅర్బన్: ఏజెన్సీ ప్రాంతం అయిన భద్రాచ లం పట్టణంలోనే దాదాపుకి 30కి పైగా టీ ఫ్రాంచై జీలు ఉన్నాయి. ఇలాంటివి మొదట్లో హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద పట్టణాలలో చూసే వాళ్లం. కానీ ప్రస్తుతం ఈ టీ దుకాణాల ఫ్రాంచైజీలు భద్రాచలం లాంటి ప్రాంతానికి వచ్చాయి. ఇక్కడి ప్రజలు కూడా వాటిని ఆదరిస్తున్నారు. గతంలో ఇంటి దగ్గర ఉండే ఏదో ఒక దుకాణం వద్ద ఒక పాల ప్యాకెట్ కొంటే, ఇంట్లో ఉండే వారు టీ చేసుకుని తాగే వారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదే రేటుతో బయట రూ.20 పెట్టి రకరకాల చాయ్ రుచులను ఆస్వాదిస్తున్నారు.

రకాలెన్నో..

అందరు విశిష్టంగా అభిమానించే చాయ్‌లు కొత్తరూపం సంతరిం చుకున్నాయి. వంద రకాల టీలు మార్కెట్లో దొరుకుతున్నాయి. చాయ్, కాఫీ అనే రెండు మాటలే ఒక్కప్పుడు వినే వాళ్లం. ఇప్పుడు అల్లం చాయ్, గ్రీన్ టీ, మసాల చాయ్, దమ్క చాయ్, బాదం చాయ్ ఇలా అనేక రూపాల్లో లభిస్తున్నాయి. ఇవన్నీ ఫ్రాంఛేజీ టీ దుకాణాలు లేదా కాన్సెప్ట్ టీ పాయింట్లలో దొరకు తున్నాయి. టీ టైం, టీ స్పాట్, టీ టైప్స్, టీ పాయిం ట్, టీ క్లబ్, చాయ్ బాబు చాయ్.. ఇలా పలు కాన్సె ప్ట్ టీ పాయింట్లు భద్రాచలంలో వెలుస్తున్నాయి. ప్రతి హోటల్లో భిన్నమైన రుచులతో చాయ్ లభ్యం అవుతున్నాయి. దాదాపు 20 నుంచి 40 రకాల చాయ్‌లు ఇక్కడ ఒకేచోట దొరికేలా చూస్తున్నారు.

యువతకు అనుకూలంగా..

యువత తాగిందే చాయ్. కూర్చుందే టీ పాయింట్. వీరి అభిష్టాలకు గౌరవం ఇస్తూ కాన్సెప్ట్ టీ స్టాల్స్ వస్తున్నాయి. టీతో పాటు కాఫీ, మిలేక్స్, కూల్ కాఫీలు, వంద వరకు రకాల చాయ్‌తో వారిని ఆక ట్టుకుంటున్నారు. దశాబ్దం క్రితం వరకు సాధారణ చాయ్ మాత్రమే ఇక్కడి ప్రజలకు తెలుసు. ఇప్పుడు యువత నోటిపై 50 రకాల చాయ్ పేర్లు ఈజీగా వస్తున్నాయి. సాధారణ ప్రజలు చిన్నపాటి హోటళ్ల లో, టీ స్టాల్స్‌లో చాయ్ అంటూ ఆర్డర్ ఇచ్చి తాగి వెళ్తుంటారు. కొంచెం ఇరానీ రుచి ఆస్వాదించాలనే వారు పట్టణంలో హైదరాబాదీ స్టైల్‌లో ఎక్కడైనా చాయ్ స్టాల్‌లో దొరుకుతుందేమో చూస్తుంటారు. ఇరానీ చాయ్‌తో ఉస్మానియా బిస్కట్లు అమ్మే హోటల్ వద్దకు వెళ్లేవారు. కానీ, యువతరం మాత్రం నచ్చిన చాయ్ తాగేందుకు బ్రాండెడ్ చాయ్ పాయింట్ల వద్దకు వెళ్తున్నారు. దర్జాకు తగ్గట్టుగా ధర లు ఉంటున్నాయి. అయినా దేని క్రేజీ దానికే.. రుచిని బట్టి, బడ్జెట్‌ను బట్టి ఆదరణ ఉటోంది.

పెరుగుతున్న ఉపాధి

టీ కొట్టు పెట్టుకుని జీవనాధారంగా సాగించేవారు ఎంతోమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో పలు సంస్థ లు తమ బ్రాండ్ పేరుతో పట్టణాలు బ్రాంచ్ లను ప్రారంభిస్తున్నాయి. పలువురు యువత కొంత మొత్తంలో నగదు చెల్లించి బ్రాంచ్‌లను ప్రారంభిస్తున్నారు.

చాయ్ కోసమే వస్తాం..



చర్ల రోడ్డులో పెట్టిన టీం క్లబ్ హోటల్లో చాయ్ తాగేందుకు ఫ్రెండ్స్ అందరం వస్తుంటాం. మేము పని చేసే షోరూంకు దగ్గరలో ఇదే మంచి హోటల్ కావడంతో పాటు చాయ్ అద్భుతంగా ఉంటుంది. నచ్చిన టేస్ట్‌లో చాయ్‌లు దొరుకుతున్నాయి. మిల్క్ షేక్‌లు కూడా ఇస్తున్నారు. మసాలా చాయ్ అయితే నాకు ఇష్టం. ఇక్కడికి వచ్చి చాయ్ తాగితే ఫ్రెష్‌నెస్ వస్తుంది.

– నిమ్మా అశోక్, భద్రాచలం

ఆదరణ బాగుంది..



పట్టణంలోని అంబేడ్కర్ సెం టర్‌లో చాయ్ బాబు చాయ్ హోటల్‌ను పెట్టి మూడేళ్లు అవు తోంది. ప్రజలు చక్కగా ఆద రిస్తున్నారు. కొత్తగా ఉందని కుటుంబ సభ్యులతో కలిసి ఈ టీ హోటల్‌ను ప్రారంభించాం. మేము ఊహించిన దానికన్నా రెట్టింపు రెస్పాన్స్ వచ్చింది. యువత ఆదరణ అద్భుతంగా ఉంది.

– నాగమణి,
చాయ్ బాబు చాయ్ హోటల్ నిర్వాహకురాలు

రూ.25 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి


విప్ రేగా కాంతారావు

మణుగూరుటౌన్: 25 కోట్ల రూపా యలతో మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి నట్లు తెలంగాణ ప్రభుత్వ విప్ పిన పాక ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. శనివారం ఆయన వివ రాలు వెల్లడిస్తూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్య టనలో భాగంగా కొత్తగూడెం వచ్చిన నేపథ్యంలో.. మణుగూరు మున్సిపాలిటీకి రూ.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో నాయుడుకుంట మినీ ట్యాంక్‌బండ్ కట్టపై రోడ్డును పటిష్టం చేయ డంతోపాటు సీసీరోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంచి గ్రీనరీగా తయారు చేయడం జరుగు తుందన్నారు. రూ.34 లక్షలతో ఆదర్శనగర్‌లోని చర్చిసమీపంలో రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ స్లాబ్ కల్వర్ట్ పను లు చేస్తామన్నారు. రూ.5 కోట్ల 50 లక్షలతో మున్సిపాలిటీ నూతన భవన నిర్మించనున్నట్లు, రూ.కోటితో చాకలి ఐలమ్మనగర్‌లో సీసీరోడ్డు లోలె వల్ బ్రిడ్జీ, డ్రెయినేజీల నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. రూ.58 లక్షలతో చినరాయగూడెంలోని చిం తకుంట్ల అలుగుపై హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణం, రూ.37లక్షలతో పీకే–1 సెంటర్ నుంచి హరిజనవాడకు సీసీరోడ్డు నిర్మాణం, రూ.కోటి 50 లక్షలతో మున్సిపాలిటీలోని వివిధ ప్రాంతాల్లో డ్రెయిన్ల నిర్మాణం, రూ.7 కోట్ల 75 లక్షలతో వివిధ ప్రాంతాల్లో సీసీ డ్రెనేజీలు నిర్మాణం చేపడుతామన్నారు. రూ.2 కోట్ల 50 లక్షలతో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం, రూ.కోటితో ఆటోనగర్ నిర్మాణం, రూ.కోటి 46 లక్ష లతో రాజుపేట, పీకే–1సెంటర్‌లలో సీసీరోడ్లు డ్రెయినేజీలు నిర్మాణం, కబరిస్తాన్ నిర్మాణానికి రూ.50 లక్షలు, కట్టువాగుపై మరొక బ్రిడ్జీ నిర్మాణం కోసం రూ.50 లక్షలు కేటాయించడం జరిగింద న్నారు. అభివృద్ధి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపాల్ శాఖమంత్రి కేటీ ఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం..


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: పినపాక నియోజకవర్గంలో ఎవరి నిజాయితీపరులో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావుకు సవాల్ విసి రారు. శనివారం స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో తాను అధికారంలో ఉన్న ప్పుడే పినపాక నియోజకవర్గ పేద విద్యార్థులకోసం డిగ్రీ కళాశాలు, ప్రభుత్వ ఐటీఐ, వంద పడకల ఆస్ప త్రి, డబుల్ బెడ్రూం ఇళ్లు తీసుకొచ్చినట్లు చెప్పారు. 'దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పుణ్యంతో ఎమ్మెల్యే అయిన నీవు.. ఆయన మరణానంతరం ఎవరి పంచన చేరావో ప్రజలకు తెలుసు. నిన్ను నమ్మి డబ్బులు ఖర్చుపెట్టి గెలిపించిన సీనియర్ నాయకులను ఎలా మోసం చేశావో నియోజకవర్గ ప్రజలు గమనించారు. తెలంగాణ ఉద్యమంలో మేము పోరాటాలు చేస్తుంటే నీవు సెక్యూరిటీ పెట్టు కుని తిరిగిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసు' అని పాయం విమర్శించారు. నాడు కాంగ్రె స్‌పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్‌ను విమర్శించిన తీరును వీడియోలో చూపించారు. పోడు భూము లకు పట్టాలు ఇప్పిస్తానని చెప్పుకున్నారని, తన హయాంలో మంజూరు చేసిన డబుల్ బెడ్రూంలకు ఇప్పటి వరకు నిర్మాణం చేయకుండా ఏం చేశారని పశ్నించారు. భద్రాచలం క్రాస్ రోడ్డు నుంచి కరీంన గర్ వరకు 395కిలో మీటర్ల నేషన్ హైవే ఎందుకు వేయించలేదన్నారు. ఒకప్పుడు కొంత మంది భూ, ఇసుక అక్రమార్కులతో కలిసి దందాలు చేసినట్లు రేగాపై ఆరోపించారు. సమావేశంలో నాయకులు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌లు సమితిసింగారం పుచ్చకాయల శంకర్, ముత్యాల మ్మనగర్ తరుణ్‌రెడ్డి, విప్పలసింగారం కనకయ్య, నాయకులు సుబ్బారెడ్డి, తిరుమలేష్, రాజేష్, చిం తల కృష్ణ, జీవరత్నం, కటుకూరి శ్రీనివాస్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

చంద్రుగొండ: మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై గ్రామస్తు లు ఖాళీబిందెలతో శనివారం నిరసన వ్యక్తం చేశారు. డైరెక్ట్ పంపింగ్ సిస్టం ద్వారా తాగునీరు అం దిస్తున్నారని విద్యుత్ మోటారు మరమ్మతుల బారిన పడటంతో తాగునీటికి గ్రామస్తులు ఇబ్బం దులు పడుతున్నారు. మరోవైపు మిషన్‌భగీరథ పథకం ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేసి నాలుగేళ్లు అయినా నేటికీ తాగునీరు అందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విజయవంతం చేయాలి

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని సింగ రేణి ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా దినోత్స వేడు కలను విజయవంతం చేయాలని సేవా అధ్యక్షు రాలు సుమతీ రాంచందర్ తెలిపారు. శనివారం సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సేవా సభ్యుల ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మార్చి 4న సాయంత్రం 5గంటలకు భద్రాద్రి స్టేడియంలో నిర్వహించే మహిళా క్రీడా పోటీల్లో పాల్గొనాల న్నారు. మార్చి 8న బంగ్లోస్ ఏరియా ఇల్లందు క్లబ్ లో ప్రధాన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డీజీఎం పర్సనల్‌ఎస్ రమేష్, సీనియర్ పీఓ సింగు శ్రీనివాస్, ఇల్లందు లేడీస్‌క్లబ్ సెక్రటరీ అనిత లలిత్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్ వేస్లీ, సెవా సెక్రటరీ షకీరా పాల్గొన్నారు.

ఇసుక బండ్లు స్వాధీనం

సాక్షి ఎఫెక్ట్..

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో అక్రమంగా ఇసు కను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈ నెల 24న సాక్షి దిన పత్రికలో వెలవడిన 'జోరుగా ఇసుక అక్రమ రవాణా'కథనానికి స్థానిక అధికారులు స్పందిం చారు. పట్టణ పోలీసులు ఇసుకను ఆక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఎడ్ల బండ్లను పట్టుకుని సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. భద్రాచలం పట్టణంలో ఇసుక రవాణాకు ఎటువం టి అనుమతులూ లేవని, నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నుంచి ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్య లు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

చర్ల: చర్లలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యం లో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఎంపీ డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ఈ దీక్షలను ఆ పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ.. 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలంలో ఫైర్ ఇంజన్ ఉం దని, అక్కడి నుంచి వచ్చేలోపు నష్టం జరుగిపోతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్ష శిబిరాన్ని ఎంపీపీ గీదా కోదండరామయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షలో పార్టీ నాయకులు లంకా వెంకట్, కొండా కౌశిక్, పాలెం చుక్కయ్య, ఇర్పా బాబూరావు, మునిగెల శివ, చిం తా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాలి


అశ్వారావుపేటరూరల్: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ విద్యాలత

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్రీడా ప్రాంగాణాలు సకాలంలో పూర్తి చేసేలా క్షేత్ర స్థాయి సిబ్బంది పని చేయాలని జెడ్పీ సీఈఓ, క్రీడా ప్రాంగాణాల పథకం ప్రత్యేకాధి కారిణి విద్యాలత ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విద్యాధరరావు అధ్యక్షతన కార్యదర్శులతో ఆమె శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో క్రీడా ప్రాంగాణాలను సిద్ధం చేయాలని, స్థల సేకర ణకు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్రీడా ప్రాంగాణాల ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చేప ట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో యువకులను క్రీడాలపై ఆసక్తి పెంచేలా ప్రోత్సహిం చాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ సీతారామరాజు, ఈజీఎస్ ఏపీఓ నరేష్, ఈఓ హరికృష్ణ పాల్గొన్నారు.

మొక్కల పోషణకు చర్యలు చేపట్టాలి

దమ్మపేట: క్రీడా ప్రాంగాణాల చుట్టూ మొక్కలు నాటి, వాటి పోషణలకు చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ విద్యాలత ఆదేశించారు. మండలకేం ద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం లో శనివారం ఆమె సంబంధితశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా సకాలంలో నీళ్లప ట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ హ్యాబిటేషన్‌కు ఒక క్రీడాప్రాంగణం విధిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అ విషయంలో నిర్ల క్ష్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ కృష్ణ, ఏపీఓ సుధాకర్, జీపీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

దుమ్ముగూడెం: ములకపాడు సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరిం చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా టీఎస్‌పీఈ జాక్ నాయకుడు కొలగాని రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈ మోహన్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ రాజేష్, సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్లు, 327 నాయకులు గోపి సాగర్, సిబ్బంది నర్సిం హారావు, నజీర్, జాషువా, సర్వేశ్వరావు తదిత రులు పాల్గొన్నారు.

పాఠశాలలో వైద్యశిబిరం

మణుగూరురూరల్: పట్టణంలోని బాలాజీనగ ర్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకు మార్ విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేసి మం దులను పంపిణీ చేశారు. వీరిలో జ్వరంతో బాధపడుతున్న పలువురి రక్తనమూనాలను సేకరించారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, అన సూయ, పార్వతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

న్యాయం జరిగేలా కృషి

భద్రాచలంఅర్బన్: భద్రాద్రి జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే లా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు వెల్లడించారు. భద్రాచలం జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) బాధ్యులు శనివారం కరకగూ డెంలో విప్‌ను కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించారు. కొత్తగూడెం 143 సర్వే నంబర్‌లోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. దీం తో స్పందించిన ఆయన మాట్లాడుతూ.. కలెక్ట ర్‌తో చర్చించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. జేఏసీ ప్రతినిధులు మొబగాపు ఆనంద్‌కుమార్, తోటమల్ల బాల యోగి, కె.అనిల్‌రెడ్డి, కాటా సత్యం, పూనెం ప్రదీప్, డి.రవికుమార్, గండెబోయిన వెంకటే శ్వర్లు, సాయిసంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధితుడికి వితరణ

దుమ్ముగూడెం: మండలంలోని చిన్న ఆర్లగూ డెం గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధి తుడు కారం వీరభద్రం కుటుంబానికి ఆర్లగూ డెం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యా యులు రూ.5,800 వితరణగా సర్పంచ్ కొర్సా సునిత చేతుల మీదుగా శనివారం అందజే శారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్సా నర సింహారావు, హెచ్‌ఎం సోమశేఖర్, ఉపాధ్యా యులు రామారావు, నాగేశ్వరరావు, నాగ రాజు, నాగేశ్వరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో సమావేశం


చంద్రుగొండ: విద్యార్థులకు అభ్యాసన పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ సత్యనారాయణ


దుమ్ముగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం శంకర్

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠ శాలలో విద్యార్థుల తలిదండ్రులతో పాఠశాల యాజమాన్యం శనివారం సమావేశం నిర్వహించిం ది పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం అపకా శంకర్.. పిల్లల హాజరు శాతం, వారి సబ్జెక్ట్స్ వారీగా విషయపరిజ్ఞానంపై తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి ఏర్పాటు చేశారు. పిల్లల క్రమశిక్షణ, భవిష్యత్‌లో రాబోవు పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి, ఉదయం సమ యంలో ఇంగ్లిష్, మాథ్స్ సబ్జెక్టులు ఎలా ప్రాక్టీస్ చేయాలి, మధ్యాహ్నం సమయంలో స్కూల్ పీరియ డ్స్‌లో జరిగే సబ్జెక్ట్స్ ఎలా ఫాలో అవ్వాలి తదితర అంశాలపై టీచర్స్ పిల్లలకు సలహా, సూచనలు అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, శ్రీవిద్య, సరిత, కుమారి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, బాలాజీ, రామకష్ణ, రజనీ, సునీత, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: పీటీఎం సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరు కావాలని ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ కోరారు. మండలకేం ద్రం చంద్రుగొండలోని జెడ్పీపాఠశాలలో శనివారం సాయంత్రం పీటీఎం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పైలెట్‌ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో మూడు జిల్లాలను ఎంపిక చేసిందని, అందులో భద్రాద్రి జిల్లా ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నెలకు ఒక సారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల ప్రగతిని తెలుసుకుంటామన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఉండేటి ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు నర్సింహారావు, మంజూశ్రీ, శకుంతల, ఎస్‌ఎంసీ సభ్యులు షబ్బీర్, సుధాకర్ పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: తమ పిల్లల ప్రతిభను తల్లిదండ్రు లు తెలుసుకోవాలని జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ ఎం పద్మ అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన టీచర్స్, పేరెంట్స్ మీంటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులలోని సృజనాత్మకత, వారి నైపుణ్యానికి సంబంధించిన ప్రదర్శనలను వారి తల్లిదండ్రులకు చూపించారు. విద్యార్థులకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ప్రజాసమస్యలపై చర్చ



చర్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోదండరామయ్య

చర్ల: మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రజాప్ర తినిధులు గళమెత్తారు. తాగునీటి సరఫరా సక్రమం గా లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యా యులు సక్రమంగా హాజరు కాకపోవడం, ఏళ్ల తర బడి నిర్మాణాలు చేపట్టిన రోడ్ల పనులు ముందుకు సాగక ఎక్కడిక్కడే నిలిచిపోవడం వంటి సమస్య లపై ప్రజాప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గీదా కోదడంరామయ్య అధ్యక్షతన మండల పరిషత్‌సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో మండ లంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, వివిధ ప్రాదేశిక నియోజకవర్గలకు చెం దిన ఎంపీటీసీ సభ్యులు వారి ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులను నిలదీశారు. సమావేశం లో ఎంపీపీ గీదా కోదండరామయ్య, తహసీల్దార్ భరణిబాబు, ఎంపీడీఓ రామకృష్ణ, వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కరకగూడెం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి దోహద పడాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో శనివారం ఎంపీపీ రేగా కాళిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ఈ సం దర్భంగా అన్ని శాఖలకు చెందిన అధికారులు జరిగిన ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించగా ఆయా శాఖలకు సంబంధించి చర్చలు జరుగాయి. ఎంపీడీఓ శ్రీను, వైద్యాధికారి మధు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పినపాక: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగిం ది. వివిధ శాఖల అధికారులు వారి ప్రగతి నివేదిక లను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ పలు సమసలపై పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర రావు, తహసీల్దార్ చల్ల ప్రసాద్, సర్పంచ్‌లు, కార్య దర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అశ్వాపురం: అశ్వాపురం మండల సర్వసభ్య సమా వేశంలో శనివారం సాదాసీదాగా కొనసాగింది. ఎం పీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన జరిగిన ఈసమా వేశంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు పలు రకాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజా సమ స్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులోచన, ఎంపీడీఓ వరప్రసాద్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.షరీపుద్దీన్, బాబు, యూడీసీ పద్మా వతి, ఎంపీఓ శ్రీనివాసరావులతోపాటు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం

దుమ్ముగూడెం: భద్రాచలం నుంచి వయా ఆర్ల గూడెం మీదుగా లక్ష్మీనగరం వరకు ఈనెల 27వ తేదీ నుంచి ఆర్టీసీ సర్వీసులను నడుపుతు న్నట్టు డిపో మేనేజర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సౌకార్యార్థం భద్రాచ లం నుంచి తునికిచెరువు, రామచంద్రునిపేట, చెరుపల్లి, మారాయిగూడెం, ఆర్లగూడెం మీదు గా లక్ష్మీనగరం వరకు భద్రాచలం నుంచి ప్రతిరోజూ ఉదయం 8.30కు మరల లక్ష్మీన గరం నుంచి భద్రాచలంకు ఉదయం 10గం టలకు అయా గ్రామాల మీదుగా గ్యస్థానాలకు చేరుకుంటుందని తెలిపారు. భద్రాచలం నుం చి సాయంత్రం 5 గంటలకు బయలుదేరి లక్ష్మీ నగరం 6.15కు చేరుకుంటుందని తిరిగి 6.30కు లక్ష్మీనగరం నుంచి బయలుదేరుతుం దని తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుల ధర్నా

మణుగూరురూరల్: దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెం టనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగ రేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) ఆధ్వర్యంలో శనివారం కాంట్రాక్ట్ కార్మికులు ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా ఎస్వోటు జీఎం డి.లలిత్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి నాసర్‌పాషా మాట్లాడారు. కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా అధ్యక్షులు మంగీలాల్, యాద గిరి, గురుమూర్తి, శంకర్,గోపి, కాంతారావు, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

సమ్మె విరమణ

భద్రాచలంఅర్బన్: సీఐటీయూ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ పీఎంహెచ్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు బకాయి వేతనాల కోసం జనవరి 3 నుంచి ప్రారంభించిన నిరవధిక సమ్మె పోరాటం ఫలించింది. కార్మికుల వేత నాల కోసం రూ.కోటి 11 లక్షలు భద్రాచలం ఐటీడీఏకు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 9 కోట్ల రూపాయలను వేతనాల కోసం విడుదల చేసింది. డీడీ రమాదేవికి కార్మికులతో చర్చించి బడ్జెట్ కాపీని అందజేసి సమ్మెను విరమింపజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి, జిల్లా కార్యదర్శి అజ్మీరా హీరాలాల్, నాయకు లు నాగమణి, నోపా శ్యామల, శ్రీను, రాము లు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర కల్యాణం

మణుగూరుటౌన్: వేంకటేశ్వరస్వామి కల్యా ణాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహిం చారు. బ్రహ్మోత్స వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏరియా జీఎం రాంచందర్–సు మతి దంపతులు పాలుపంచుకుని కల్యాణ వేడుకలు నిర్వహించారు. ఈ సదర్భంగా జీఎం రాంచందర్ మాట్లాడుతూ.. సింగరేణీయుల రక్షణార్థం, లోక కల్యాణార్థం బ్రహోత్సవాలు జరిపిస్తున్నట్లు తెలిపారు. పట్టు వస్త్రాలు ఆల యకమిటీ వారు అందించగా ముత్యాల తలం బ్రాలు ఎస్‌వీఎస్‌ఎస్ వర్మ, ఎం.సీతారామ్‌రెడ్డి, రాధాకృష్ణ, దంపతులు అందించారు. వేదమం త్రాలు, డోలు వాయిద్యాలతో అత్యంత వైభ వంగా స్వామి వారి కల్యాణ వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతిగౌడ్–క రుణ, డాక్టర్ శేషగిరిరావు దంపతులతోపాటు ఏరియా అధికారులు కార్మికులు వారిక కుటుం బ సభ్యులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కార్మికులకు కౌన్సెలింగ్

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలో సిం గరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు 2022 సంవత్సరంలో కనీసం వంద మస్టర్స్ పూర్తిచే యని గైర్హాజరు కార్మికులకు శనివారం మణు గూరు ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గైర్హా జరు కార్మికులతోపాటు కౌన్సిలింగ్ కమిటీ సభ్యులు గుర్తింపు సంఘం నేత వి ప్రభాకర్ రావు, మెడికల్ సూపరిటెండెంట్ సురేష్, ప్రాజెక్టు మేనేజర్ రాముడు, ఉత్తమ ఉద్యోగు లు, సీనియర్ పీఓ రామేశ్వర్, సంక్షేమాధికారి మధార్‌సాహెబ్, ఫిట్ సెక్రటరీ బుద్ద వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మణుగూరురూరల్: మాదిగ ఐక్యవేదిక మం డల నూతన కమిటీని శనివారం ఎన్నుకు న్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా గం గారపు రమేష్, కార్యదర్శిగా బోయిళ్ల రాజు, ఉపాధ్యక్షుడిగా పాడుతూరి రాములు, చుక్కా శంకర్, సహాయ కార్యదర్శులుగా తేగటి చిరం జీవి, పాడుతూరి రాము, కోశాధికారిగా పడి దల సురేష్, ప్రచార కార్యదర్శిగా వరికిల్ల కృష్ణ, కమిటీ సభ్యులుగా కన్నెగంటి వేణు, రావులప ల్లి వెంకట్, బోయిళ్ళ సత్యం, సూదిపోగు లక్ష్మణ్‌రావు, రామనర్సయ్య, కొప్పుల మల్లేష్, పడిదల సతీష్‌లను ఎన్నుకున్నారు.

తాగునీటి సరఫరా పనులకు భూమిపూజ

చంద్రుగొండ: మండలంలోని తుంగారం గ్రామంలో తాగునీటి సరఫరా కోసం పైప్‌లైన్ల విస్తరణ పనులకు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రసూల్ శనివారం భూమిపూజ నిర్వ హించారు. పైప్‌లైన్ విస్తరణ కోసం జెడ్పీ నిధు లు రూ.4 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ పార్వతి, సర్పంచ్ బాణోత్ కుమారి, ఉన్న నాగరాజు, ఆళ్ళ వెంకటేశ్వర్లు, భీలునాయక్, సెక్రటరీ రమేష్, సుబ్బయ్య, పుల్లయ్య, పంతులు తదితరులు పాల్గొన్నారు.